# ఆహ్వానం

## కృష్ణాజిల్లా రచయితల సంఘం

## ప్రపంచ తెలుగు రచయితల సంఘం

**ఆధ్వర్యంలో**

# 3వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు

---

**2015 ఫిబ్రవరి, 21, 22 శని, ఆది వారాలలో**

**విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం**

**కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ సభాప్రాంగణంలో**


**శ్రీ మండలి బుద్ధప్రసాద్**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి

**గౌరవాధ్యక్షులు**

**శ్రీ గుత్తికొండ సుబ్బారావు**

**అధ్యక్షులు**

**9440167697**

guttikondasubbarao@gmail.com

**ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్**

సభ్యులు, కేంద్ర హిందీ సంఘం, భారత ప్రభుత్వం

కార్యనిర్వాహక అధ్యక్షులు

**డా. జి వి పూర్ణచందు**

ప్రధాన కార్యదర్శి

**9440172642**

**purnachandgv@gmail.com**

"రానున్న కాలంలో తెలుగుభాష మనుగడ" పై దృష్టి సారిస్తూ...

# ప్రపంచ తెలుగు రచయితల 3వ మహాసభలు

తెలుగు భాష, సంస్కృతి, చరిత్ర, సాంకేతిక రంగాలలో రేపటి అవసరాలనూ, రేపటి మనుగడనూ, రేపటి స్థితిగతులనూ ప్రధానంగా దృష్టిలో పెట్టుకుని, ప్రాంతాల కతీతంగా తెలుగు రచయితలందరినీ సమావేశపరిచే లక్ష్యంతో **2015 ఫిబ్రవరి, 21, 22 తేదీలలో** విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో **ప్రపంచ తెలుగు రచయితల 3వ మహాసభలు** జరుగుతున్నాయి.

కృష్ణాజిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో 2007లో జరిగిన తొలి ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు తెలుగు ప్రజలలో భాషాచైతన్యాన్ని కలిగించటానికి తోడ్పడగా, 2011లో జరిగిన రెండవ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు సమాచార సాంకేతిక రంగంలో తెలుగు వినియోగానికి ప్రభుత్వ పరంగా పటిష్టమైన చర్యలు తీసుకోవటానికి తోడ్పడ్డాయి. దేశ, విదేశాల నుండి ఎందరో ప్రముఖులు ఈ మహాసభలలో పాల్గొన్నారు.

2013 సెప్టెంబరులో జరపతలపెట్టిన **3వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు** ఆనాడు నెలకొన్న రాష్ట్ర విభజన పరిస్థితుల రీత్యా వాయిదాపడిన సంగతి తమకు తెలుసు. ఈ మహాసభలను తిరిగి అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని, **2015 ఫిబ్రవరి, 21, 22** తేదీలలో నిర్వహించాలని సంకల్పించాం.

నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత దేశవ్యాప్తంగా వేలాదిమంది రచయితలు ఈ మహాసభల కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులలో ఈ మహాసభల ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకుని సాహితీ ప్రముఖులు, పాత్రికేయ ప్రముఖులు ఎందరో ఈ మహాసభలు ఒక తక్షణావసరంగా భావిస్తున్నారు. నిజానికి, సభానిర్వహణ, వనరుల సమీకరణ అనుకూలంగా లేనప్పటికీ, ఈ కార్యక్రమ నిర్వహణలకు శక్తికి మించి నడుం బిగుస్తున్నామని సవినయంగా మనవి చేస్తున్నాం. అందరినీ సహకరించ వలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

నవ్యాంధ్రప్రదేశ్'లో జరుగుతున్న తొలి భారీ సాహిత్య కార్యక్రమం ఇది. ప్రాంతాల కతీతంగా ప్రపంచంలో ఎల్లెడలా విస్తరించి, ప్రతిభా పాటవాలతో రాణిస్తున్న తెలుగు భాషాభిమానులకూ, సాహితీమూర్తులందరికీ స్వాగతం పలుకుతున్నాం. అనుకూలంగా స్పందించవలసిందిగా ప్రార్థిస్తున్నాం.

## ఈ మహాసభలలో...

- తొలి భాషాప్రయుక్త రాష్ట్ర విభజన జరిగిన దరిమిలా తెలుగువారి భాషా సంస్కృతులు, చరిత్ర, మరియు సాంకేతిక ప్రగతికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించేలా నూతన విధాన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం గురించి...
- అనేక రాష్ట్రాలలో అధికారభాషగా ఉన్న హిందీ విషయంలో కేంద్రం అనుసరిస్తున్న విధానాలనే తెలుగుభాష విషయంలోనూ అనుసరింప చేయటానికి అవకాశాల గురించి...
- తమిళనాడు, ఒడిసా, కర్ణాటక, బెంగాల్ తదితర రాష్ట్రాల్లోనూ, బ్రిటిష్'లైబ్రరీ మరియూ ఇతర విదేశీ గ్రంథాలయాల్లోనూ ఉన్న తెలుగు ప్రాచీన గ్రంథాల నకళ్ళను తెచ్చుకునే విషయమై ప్రభుత్వాల పరంగా చేపట్టవలసిన చర్యల గురించి....

- ప్రముఖ తెలుగు రచయితల అద్భుత సాహిత్యాన్నీ, వారి జీవిత చరిత్రల్నీ జాతీయ భాషల్లోకి, మరియూ ఇంగ్లీషులోకీ అనువదింప చేయటం ద్వారా దేశ విదేశాల్లోని తెలుగు ప్రముఖుల కృషికి గుర్తింపు తీసుకు రావటం గురించి…
- రేపటి అవసరాల ప్రాతిపదికగా తెలుగు భాషాబోధన, తెలుగు మాధ్యమంలో పాఠ్యాంశాల రూపకల్పన, సమాచార సాంకేతిక రంగంలో తెలుగు వినియోగం, యూనికోడ్, పదకోశాల అభివృద్ధి, తెలుగు చదువుకునే విద్యార్థులు, అధ్యాపకుల పట్ల వివక్షపూరిత విధానాలు, ఎన్నాళ్ళనుండో పదేపదే కోరుతున్నా ఆచరణకు నోచుకోని ఇంకా అనేక అంశాలపై కేంద్రం మరియూ రాష్ట్రాల ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్ళ వలసిన అంశాల గురించి…
- తెలుగు భాషకు క్లాసికల్ ప్రతిపత్తి లభించిన దరిమిలా పరిణామాలను పరిశీలించి, తెలుగు భాషా పరిశోధనల కోసం చేపట్ట వలసిన చర్యల గురించి…
- తమిళనాడు, ఒడీసా, కర్ణాటక, బెంగాల్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలలో జీవిస్తున్న తెలుగువారి జీవనం, తెలుగు భాషా సంస్కృతులను కాపాడుకోవటంలో తెలుగువారు ఎదుర్కొంటున్న సమస్యలు, తెలుగు నేర్చుకోవటానికి కావలసిన పుస్తకాలు ఇతర ఉపకరణాల అందజేత, భాషాపరంగా అక్కడి సమస్యల గురించి…

  ఇంకా ఇతర సాహిత్యపరమైన అంశాల గురించి చర్చలు జరుగుతాయి. భాషోద్యమ స్ఫూర్తితో పాల్గొనవలసిందిగా అందరికీ ఆహ్వానం

# కార్యక్రమం

1. జాతీయ తెలుగు ప్రముఖులు, వివిధ భాషల్లో జ్ఞానపీఠ పురస్కార గ్రహీతలు, ప్రసిద్ధ సాహితీవేత్తలు, పాత్రికేయ ప్రముఖులు, సినీరంగ ముఖ్యులు ఇంకా అనేక మందిని ఈ మహాసభలకు ఆహ్వానిస్తున్నాము.
2. భువనవిజయం, ఆశుకవితా విన్యాసం, కవిసమ్మేళనాలు, అవధానం, ఇతర సాహిత్య కార్యక్రమాలు ఉంటాయి. దాదాపు 100మంది సాహితీ ప్రముఖులు పరిశోధకులు, సాంకేతిక రంగ ప్రముఖులు ప్రసంగిస్తారు.
3. ‘3వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభల’ సందర్భంగా ‘తెలుగు భారతి’ ప్రత్యేక పరిశోధనా గ్రంథం మరియు “తెలుగు యువత” మహాసభల ప్రత్యేక సంచిక విడుదల అవుతాయి.
4. సభా వేదికపైన వీలైన సమయంలో రచయితలు తమ రచనలను ఆవిష్కరింప చేసుకునే అవకాశం ఉంటుంది.
5. పూర్తి కార్యక్రమ వివరాలు సభాస్థలి వద్ద రిజిస్ట్రేషన్ సమయంలో అందజేయబడతాయి.

# ప్రతినిధులకు సూచనలు

**‘3వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభల’** కోసం రూ. 300/- చొప్పున చెల్లించి ఇప్పటికే షుమారు 1500 మంది ప్రతినిధులుగా నమోదయ్యారు. ఇది ఈ మహాసభల పట్ల దేశవ్యాప్తంగా ఉన్న తెలుగు భాషాభిమానులకూ, సాహితీపరులకూ గల అభిమానాన్ని చాటుతోంది.

ఈ మహాసభలు వాయిదాపడటానికి ముందే నమోదైన ఈ 1500 మందీ ఇప్పుడు ఎలాంటి రుసుములూ చెల్లించ నవసరం లేదు. సభాస్థలిలో సౌకర్యాలు సరిపోని కారణంగా కొత్త రిజిస్ట్రేషన్లు గానీ, స్పాట్ రిజిస్ట్రేషన్లు గానీ చేయలేమని మనవి!

ప్రతినిధులు ముందుగా వచ్చి రసీదు, గుర్తింపు కార్డులను చూపించి ఉపాహారాలు, భోజనాలు, మహాసభల జ్ఞాపిక, మహాసభలలో పాల్గొన్నట్టు ధృవీకరణ పత్రమూ మరియూ తెలుగు యువత ప్రత్యేక సంచిక కోసం కూపన్లను తీసుకోవలసిందిగా కోర్తున్నాం!

వసతి ఏర్పాట్లు ఎవరికి వారే చేసుకో వలసి ఉంటుంది. విజయవాడలో సభాస్థలికి దగ్గరగా ఉన్న హెూటళ్ల టెలిఫోన్ నెంబర్ల పట్టికను జతచేస్తున్నాం. విజయవాడ బస్'స్టేషన్, మరియు రైల్వేస్టేషన్'లకు 'నడకదూరం'లో తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం ఉంటుంది. సిటీబస్సులు, ఆటోలు కూడా అందుబాటులో ఉంటాయి.

గత అనుభవాల రీత్యా అప్పటికప్పుడు వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని, జ్ఞాపికలు కావాలనీ, ఇతర సౌకర్యాలు కావాలని నిర్వాహకులపైన వత్తిడి చేయవద్దని ప్రార్థిస్తున్నాము.

## మరిన్ని వివరాలకోసం:

**గుత్తికొండ సుబ్బారావు : 9440167697,**

**డా. జి వి పూర్ణచందు: 9440172642**

**శ్రీ గోళ్ళనారాయణరావు; 9246476677**

**శ్రీమతి భమిడిపాటి బాలాత్రిపుర సుందరి: 9440174797**

**శ్రీ టి శోభనాద్రి: 9440524305**

**శ్రీ గబ్బిట దుర్గాప్రసాద్ 9989066315**

**శ్రీ చింతపల్లి వెంకటనారాయణ 9441091692**

**డా. గుమ్మా సాంబశివరావు: 9849265025**

**డా. పాలపర్తి శ్యామలానందప్రసాద్: 9440346287**

**డా. వెన్నా వల్లభరావు: 9490337978**

**శ్రీ పువ్వాడ తిక్కన సోమయాజి: 9885628572**

**శ్రీ తూములూరి రాజేంద్రప్రసాద్: 9490332323**

**శ్రీ గాజుల సత్యనారాయణ: 9848687652**

**శ్రీ చలపాక ప్రకాశ్: 9247475975**

**కరెడ్ల సుశీల 9440330500**

**శ్రీ కె. వి ఎల్ ఎన్ శర్మ: 9963668247**

**డా. గుడిసేవ విష్ణుప్రసాద్ 9441149608**

**శ్రీ విడియాల చక్రవర్తి: 9440139025**

**శ్రీ శిఖా ఆకాశ్ 9298901571**

**శ్రీమతి పి నాగలక్ష్మి 9849454660**

**శ్రీమతి మాదిరాజు శివలక్ష్మి 9395379582**

**డా. ఘంటా విజయకుమార్ 9948460199**

**శ్రీ మహమ్మద్ శిలార్: 9985564946**

**శ్రీ జి. వి రాములు: 9848622521**

**శ్రీ ఎస్ వి రత్నారావు 9441305468**

**శ్రీ జె వి సాయిరాం ప్రసాద్: 9490742807**

**శ్రీమతి కోకా విమలకుమారి: 9885676531**

**డా. రెజీనా 0866-2470522**

**శ్రీమతి కావూరి సత్యవతి. 9912340962**

**శ్రీ రఘునందన్ 9440848924**